# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 11 | జూన్ | 2024 పేజీలు: 9


## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీటిని వెంటనే పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ జూన్ 10(ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీటిని వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె తన చాంబర్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు, విద్యార్థులకు దుస్తుల పంపిణీపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 12న పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న ..మిగతా 2లో



### పట్టణంలోని పలు జంక్షన్‌ల వద్ద

## ప్రమాద నివారణ చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎన్‌హెచ్ఎఐ, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలన

మిర్యాలగూడ, జూన్ 10,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో పలు జంక్షన్ ల వద్ద, జాతీయ రహదారులపై వరుస ప్రమాదాలను నివారించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. సోమవారం మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు, సిఐలు ఎస్ఐలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న వేములపల్లి, శెట్టిపాలెం, అన్నపురెడ్డి గూడెం, ఏడు కోట్ల తండా, రామచంద్ర గూడెం వై జంక్షన్, నందిపాడు బైపాస్, చిల్లాపురం, చింతపల్లి, ఈదుల గూడ, గూడూరు జంక్షన్ల వద్ద పరిశీలించారు. ఇటీవల కాలంలో అత్యధిక ప్రమాదాలు చోటుచేసుకుని అవి ప్రమాదకర జోన్స్‌గా మారాయన్నారు. ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీస్ అధికారులు సంయుక్తంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు , ఎస్ టైప్ ..మిగతా 2లో

### చిన్న లిఫ్టులతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

### జూన్ 30 కల్లా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి

### రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 10 (ప్రజాజ్యోతి): చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో హుజూర్నగర్,కోదాడ నియోజకవర్గాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములపై సంబంధిత అధికారులు రైతులతో జరిపిన సమీక్షా సమావేశంలో కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై దృష్టి సారించిందని, తక్కువ ఖర్చుతో సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా లిఫ్ట్ ఇరిగేషన్ పై దృష్టి సారించలేదని దీనివల్ల రైతులు చాలా నష్టపోయారని మంత్రి తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 35 లిఫ్టులు,కోదాడ నియోజకవర్గంలో 19 లిఫ్టులు ఉన్నాయని జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్లు పథకాలు నాగార్జునసాగర్,కృష్ణా నదిపై,మూసీ నదిపై,కొన్ని పాలేరు వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ నిర్మాణం చేయడం జరిగిందని,గతంలోని పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇరిగేషన్ పథకాలన్నీ నిర్వీర్యం అయ్యాయని మంత్రి తెలిపారు ఇరిగేషన్లు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపాలని లిఫ్టులన్నీ జూన్ 30వ తేదీ కల్లా 100% పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. లిఫ్టులను పూర్తిస్థాయిలో మరమ్మత్తుల అనంతరం లిఫ్టులను పర్యవేక్షించడానికి కాంటాక్ట్ పద్ధతి పై లిఫ్ట్ ఆపరేటర్, ఎలక్ట్రీషన్,ఫిట్టర్,వాచ్మెన్ వంటి సిబ్బందిని తాత్కాలిక పద్ధతిలో నియమించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నీటి లభ్యత ఉన్నచోట కొత్తగా డిజైన్ చేసి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను మంజూరు చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. చివరి ఆయకట్టు వరకు నిరంధించడమే ప్రభుత్వ ..మిగతా 2లో

## ప్రజావాణిలో ప్రతి అర్జీని పరిష్కరించాలి

### ప్రజావాణిలో ప్రతి అర్జీని పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 10(ప్రజాజ్యోతి):గ్రీవెన్స్ లో వచ్చే ప్రతి ధరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్,జెడ్.పి. సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డిఓ మధుసూదన్ రాజుతో కలసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో ప్రజల ..మిగతా 2లో

## విలువలతో కూడిన విద్యను అందించాలి

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



హాలియా,జూన్10(ప్రజా జ్యోతి) : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను పాఠశాలలో అందించాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో నూతనంగా ప్రారంభించిన శ్రీ శ్లోక ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ..మిగతా 2లో



### పట్టణంలోని పలు జంక్షన్‌ల వద్ద

# ప్రమాద నివారణ చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి...

కోన్స్ ఏర్పాటు, సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయడం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్సైలు శ్రీను నాయక్, కృష్ణయ్య, రాంబాబు, విజయ్ కుమార్, ఇరుగు రవి, మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

# పజావాణిలో ప్రతి అర్జీని పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.సూర్యాపేట పట్టణ పరిధిలో గల ఇందిరమ్మ మూడవ పేజ్ కాలనిలోని అలాగే కేసారం లో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు ఇల్లులను అప్పగించుటకు 10 టీమ్ లు ఏర్పాటు చేసి సత్వరమే సమస్య ని పరిష్కరించి లబ్ధిదారులకు త్వరగా ఇల్లులను అప్పగించాలని సూర్యాపేట ఆర్ డి ఓ వేణు మాధవ్ ని ఆదేచించారు.తదుపరి జూన్ 12 న పాఠశాలలు పునః ప్రారంభ సందర్భంగా పనులు పూర్తి అయిన అమ్మ ఆదర్శ పాఠశాలలను స్థానిక ఎమ్మెల్యే చే ప్రారంభించి విద్యార్థులకు యూనిఫామ్,పుస్తకాలు వారిచే ఇప్పించవల్సిందిగా ఆర్డీఓ లను,డి.ఇ.ఓ కు,ఎం.పీ.డీ.ఓ.లకు, యం.ఇ.ఓ.లకు సూచించారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు తప్పకుండ హాజరు కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో ఎక్కువగా భూసమస్యలకు సబందించి 36,ఇతర శాఖలకు సంబంధించి 32 మొత్తం 68 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్,డి ఈ ఓ అశోక్,డి పి ఓ సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఎం హెచ్ ఓ కోటాచలం,డి టి డి ఓ శంకర్,డి డబ్ల్యూ ఓ వెంకట రమణ,ఏ ఓ సుదర్శన్ రెడ్డి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీటిని వెంటనే పూర్తిచేయాలి

మొదటి పేజీ తరువాయి...

దృష్ట్యా అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు దుస్తుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్లు, ఎలక్ట్రికల్ వంటి మరమ్మతు పనులను చేపట్టడం జరిగిందని, వీటన్నిటిని ఇక జాప్యం లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మిషన్ భగీరథ ఎస్ ఈ డి. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# చిన్న లిఫ్టులతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

లక్ష్యమని మంత్రి తెలిపారు.కొత్త ఇరిగేషన్ స్కీములు కొరకు భూసేకరణ చేయడం జరుగుతుందని కావున రైతులు తమ పూర్తి సహకారాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులకు అందించాలని మంత్రి సూచించారు.నేటిపారుదల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని మంత్రి తెలిపారు.చెరువులను ఆక్రమణకు గురి అయితే అట్టి వారిపై కేసులు పెట్టాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ పై ఇంత పెద్ద ఎత్తున రైతులు,ఇరిగేషన్ అధికారులు,రెవెన్యూ అధికారులు,సంబంధిత అధికారులు అందరితో సమావేశం పెట్టి ఒక యాక్షన్ ప్లాన్ తయారు



చేయడం వలన ఈ లిఫ్టు ఇరిగేషన్ స్కీముల ద్వారా రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని కలెక్టర్ తెలిపారు.రైతు యొక్క ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని,రెవెన్యూ డివిజన్ అధికారులు చెరువుల ఆక్రమణ,ప్రభుత్వ భూముల రక్షణ కొరకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చెరువులలో పూడిక తీసుకోనుటకు ప్రతి గ్రామంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ పంటల కొరకు అయితే చెరువు మట్టిని వాడుకొనుటకు రైతులకు అవకాశం కలిగిస్తా మని,ఆ సాకుతో చెరువులను ఆక్రమించాలని చూసై అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రైతులు ఇచ్చిన సలహాలను సూచనలను అధికారులు నోట్ చేసుకోవాలని వారు కోరిన ప్రకారం స్కీములను మరమ్మతులు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓఎల్యం ఇన్ సి డి.నాగేంద్రరావు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు,ఎస్సీ నరసింహారావు,ఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే చంద్రరావు,మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాం

**త్రాగునీరు డ్రైనేజీతో కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం**

**నిలువనీరు ఉన్నచోట దోమలు పెరగకుండా ఆయిల్ బౌల్స్, గంబుషియా చేప పిల్లల్ని వదులుతాం**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర వెల్లడి**




నల్లగొండ జూన్ 10(ప్రజాజ్యోతి): ఋతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు పడుతున్న సందర్భంగా మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ పై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆయా జిల్లాల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. దోమలు పెరిగే ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని నీరు కలుషితం కాకుండా విష జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, త్రాగునీరు డ్రైనేజీ నీరుతో కలవకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, వర్షపు నీరు నిలవ ఉండకుండా చర్యలు తీసుకుంటూనే నీరు నిలువ ఉన్నచోట దోమలు పెరగకుండా నివారణ కోసం ఆయిల్ బౌల్స్, గంబూషియ చేప పిల్లలని వదులుతామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ సర్వే కొనసాగుతున్నదని, స్కూల్ పిల్లలకు మొదటి విడత యూనిఫార్మ్ పంపిణీ చేయడానికి అన్ని చర్యలు పూర్తయ్యాయని, రెండవ విడత యూనిఫామ్ కి సంబంధించి ఇప్పటికే జిల్లాకు క్లాత్ వచ్చిందని దానికి సంబంధించిన కుట్టు, పంపిణీ ని సైతం త్వరితగతిన పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఎ పి డి నాగిరెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విలువలతో కూడిన విద్యను అందించాలి

మొదటి పేజీ తరువాయి...

విద్య అంటే తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థికి కేవలం విద్యనే బోధించడం కాదు, పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే సరైన గుర్తింపు పాఠశాలకు లభిస్తుందని తెలిపారు.వివిధ ప్రాంతలలో విద్యా సంస్థలను నెలకొల్పి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్న డైరెక్టర్ ఆంజనేయులును ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,నిమ్మల లక్ష్మారెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, పాఠశాల చైర్మన్ కుకడాల ఆంజనేయులు,డైరెక్టర్ లు రుజ్జరి నవీన్,కుకడాల సంతోష్,చెరుకు నవీన్ కుమార్,కుకడాల నరేష్, ప్రిన్సిపల్ సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ని తరలించడం మానుకోవాలి

## బీజే వై ఎం,జిల్లా అధ్యక్షులు కపిల్



భువనగిరి,జూన్ 10 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ నీ మోట కొండూరు మండలం చందేపల్లి గ్రామానికి తరలించడాన్ని విరమించుకోవాలని భువనగిరి కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ హనుమంత్ కె జెడంగే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని అర్బన్ రెసిడెన్ని యల్ స్కూల్ ని తరలించడం ప్రభుత్వం వెంటనే మాను కోవాలని ఆయన అన్నారు 2017 వ,సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పట్టణ ఆవాస పాఠశాల బడి బయట పిల్లలు చదువుటకు వీలుగా పట్టణ ప్రాంతంలో నిర్వహించాలని సమగ్ర శిక్షణ నిధులతో భువనగిరి పట్టణంలో కొనసాగిస్తున్నారు కానీ ఇప్పుడు అరకొర వసతులతో రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామం మూటకొండూర్ మండలంలోని చందేపల్లి గ్రామానికి మార్చు తున్నారు.కానీ ఇది పట్టణ ప్రాంతంలో ఉండేటట్లు చూసి పిల్లల ఆరోగ్య వసతుల దృశ్య మారకుండా ఉండేటట్టు చర్యలు,తీసుకోవాలని ఆయన అన్నారు.అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని తరలించడం వెంటనే మానుకోకపోత యువమోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్య క్రమాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కొలిచెలిమ మల్లికార్జున్ గీసా కొండల్ తాడూరి,కిరణ్ కుమార్ వెంకటరమణ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# యువకులు సామాజిక సేవలో ముందుండాలి

కోదాడ టౌన్ జూన్ 10 (ప్రజా జ్యోతి): కోదాడ లోని 25వ వార్డులో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ బాబా అభినందనీయులని కోదాడ




ఎమ్మెల్యే పద్మావతి అన్నారు.సోమవారం వార్డులో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యారంగ అభివృద్ధికి తోడ్పడు అందించడం ప్రశంసనీయమన్నారు. గతంలో వార్డులో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా ప్రజలు రక్షణ కల్పించారన్నారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలు అభ్యసించి పేదలకు అండగా ఉంటున్న బాబా ఆదర్శనీయుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి సేవ గుణం ఉన్న యువ నాయకులు బాబా ఉండడం ప్రశంసనీయమన్నారు. బాబా సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు వార్డు ప్రజలు సేవా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని ప్రమీల,కౌన్సిలర్ మధార్, అలీ, గురవయ్య ,అరుణ్ పుల్లయ్య, నాగేశ్వరరావు ,పృద్వి, మంగ పుష్ప, ఉన్నారు.

# ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్టును తొలగించాలి



నాంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని స్నేహా పురి కాలనీలో గ్రామీణ వికాస్ బ్యాంక్ పక్కన ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్టు పుచ్చిపోయి, కరెంటు స్తంభం తీగలకు తగిలేలా ఉందని, అధికంగా గాలి విస్తే విరిగి ప్రయాణికులపై పడే విధంగా ఉన్నందున తక్షణమే చెట్టును తొలగించాలని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు తావివ్వకుండా హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు అతికించి అధికారులు ఎలాంటి నిర్లక్ష్యానికి గురికాకుండా చూడాలన్నారు. అలాగే మండలంలో పలు విధులలో తేలికపాటి వర్షానికి నీరు కుండపోతల నిలిచిపోతుందని, దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. నిలిచిన వర్షపు నీరు ఎటువైపు వెళ్లడానికి సౌకర్యం లేకుండా ఉన్నందున నీరు మురుగువాసన పట్టి ఈగలు, దోమలు ఎండలోకి వస్తున్నాయని, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. నిలిచిపోయిన వర్షపు నీళ్లని కాలువలోకి మళ్ళించాలని అధికారులను కోరారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## టి యు డబ్ల్యూ జే

భువనగిరి,జూన్ 10 (ప్రజాజ్యోతి): దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు,అన్నారు సోమవారం భువనగిరిలో జరిగిన,టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసినందున ఇచ్చిన మాటను నిలుపు కోవాలన్నారు.గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం,ఉత్తర్వులు జారీ చేయాలి అన్నారు.ఈనెల 19,20వ తేదీలలో ఖమ్మంలో నిర్వహి స్తున్న టియుడబ్ల్యూజే, మూడవ,రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతం శెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెలిమినేటి జహంగీర్,పాశం నవీన్, ఆరే కుమార్,బాలకృష్ణ,శశిధర్ రెడ్డి, సైమన్,బైరి విశ్వనాథం ఎం మల్లేశం,ఎండి జమా లుద్దీన్, జాకిర్ సతీష్,సురేష్ నరసింహా చారి,ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ నూతన చిహ్నంపై సూచనలు

నాంపల్లి,జూన్,10(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వ నూతన చిహ్నంపై సూచనలు చేస్తూ, ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం మరియు అగ్రవర్ణం భూస్వామి పాలకవర్గంపై అణగణ వర్గాల రాజ్యం కోసం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్క సారలక్క ల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిక చిహ్నంలో ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదిక చిహ్నంలో ఉంచిన ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ, భావనని పేరుతో వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని భావితరాల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అవుతుందని, తెలంగాణ వైభోహో పేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిక ఆవుతుందన్నారు. కాబట్టి ఈ చిహాన్ని తమ ముందు ఉంచుతున్నట్లు ధర్మ సమాజ పార్టీ ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చిహ్నం స్వాగతిస్తున్నామని, పలు సూచనలు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మండల కో కన్వీనర్స్, సురేష్ మహారాజ్, ప్రశాంత్ మహారాజ్ మండల నాయకులు మోహన్ మహారాజ్, గిరి రావణ్ చిన్నలింగాయన్ యాదవ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.




# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

తుర్కపల్లి మండలం, జూన్ 10 (ప్రజా జ్యోతి) : కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఏడిఏ దేవ్ సింగ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్, తుర్కపల్లి, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి గ్రామాల్లో విత్తన స్క్వాడ్ టీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి, వలిగొండ, పోచంపల్లి మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. విత్తన కొనుగోలు ఎం ఎస్ పి ధర మించకూడదని, కొనుగోలు చేసిన రైతులకు బిల్లు తప్పనిసరిగా అందజేయాలని విత్తన డీలర్లను ఆదేశించారు. విత్తన విక్రయ వివరాలు కలిగిన రిజిస్టర్ అప్డేట్ లో ఉంచాలని సూచించారు. సీడ్ ఆక్ట్ ప్రకారమే అమ్మకాలు జరగాలని, కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఏవో దుర్గేశ్వరి, పోచంపల్లి ఏవో ఖాన్, వలిగొండ ఏవో అంజని పాల్గొన్నారు



# ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలి**

**అభివృద్ధి చూసి ఓర్వలేకే నిందలు: మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు**



తిరుమలగిరి జూన్ 10 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి శాసనసభ్యులు ఉద్యమకారుడు మందుల సామేలు కు నియోజవర్గంలో రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కొవర్టుగా పనిచేస్తూ తప్పుడు ప్రచారాలకు ఒడిగాడుతున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా నాయకుడు ఉద్యమకారుడు అయిన ఎమ్మెల్యే పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వ్యక్తులు ఎమ్మెల్యేను విమర్శిస్తే పెద్ద నాయకులు అవుతాం అని అనుకోవడం వారి భ్రమ్మ అని నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు చేయడం తప్ప వారికి వేరే ఉద్దేశమే లేదని ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది అని ఆమె అన్నారు వారికి ఏమి చేయాలో తెలియక శాలిగౌరారం మండలంలోని ఇటుకలపాడు వంగమర్తి మూసి వాగు నుండి ప్రభుత్వం అనుమతితోనే యాదాద్రి ధర్మల్ ప్లాంట్ ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావాల్సిన ఇసుకను తుంగతుర్తి నియోజకవర్గ నుండి ఇసుక తరలి వెళ్తున్నట్టు స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మీడియా ముఖంగా ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడగా వివరణ ఇచ్చారని ఎమ్మెల్యే పై దుష్ప్రచారానికి పూనుకున్న వ్యక్తులు వారి వీధి విధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది అని గత ఎమ్మెల్యేకు కోవర్ట్ గా ఉండితుంగతుర్తి నియోజకవర్గం నుండి ఇసుక దందా చేసిన వారే నేడు ఎమ్మెల్యే పై విమర్శలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని కొంతమంది బిక్కేరు వాగు నుంచి వారు చేసే ఇసుక దందా నిలిపేయడంతో ఇదంతా తెరపైకి తీసుకువచ్చి రాద్ధాంతం చేయడం తప్ప మరొకటి లేదు ఎమ్మెల్యేలపై విమర్శలు చేయడం వల్ల మేము పెద్ద నాయకులం అవుతామని అనుకోవడం వారి అపోహ ఎమ్మెల్యేగా గెలవగానే బిక్కేరు వాగులో వేసిన రోడ్లను తీయించిన ఘనత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు చెందుతుందని నారగోని అంజయ్య చేసే ఇసుక దందాకు మార్గ%శీ% లేక రాద్ధాంతం చేస్తున్నాడని ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తే పెద్ద నాయకుడిని అవుతానని అనుకోవడం తగదు బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బిక్కేరు వాగులో వేసిన రోడ్లను తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని ఎమ్మెల్యే పై నారగోని అంజయ్య తన సొంత ప్రయోజనం కోసమే అసత్య ఆరోపణలు చేయడం తప్ప వేరేది ఏమి లేదని ఇసుక దందా చేసే అవకాశం ఇస్తే ఇలాంటి అసత్య ప్రచారాలు ఆరోపణలు చేసేవాడు కాదని అన్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానించిన తుర్కపల్లి మండల నాయకులు



తుర్కపల్లి మండలం, జూన్ 10 (ప్రజాజ్యోతి): నల్లగొండ, ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను సోమవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదారాబాద్ లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్ ,మండల ప్రధాన కార్యదర్శి గుంటి మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకుడు ధానబోయిన మల్లేషం, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ జిట్ట కిషన్ యాదవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, బూత్ అధ్యక్షుడు గాజె మల్లేశం,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కోడారి పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పసునూరు అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం

నాంపల్లి, జూన్,10(ప్రజాజ్యోతి):మండలంలోని పసునూరు గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ టీచర్ శాంతకుమారి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఆట పాటల ద్వారా మరియు ఇంగ్లీష్ మీడియం విద్యను బోధించడం జరుగుతుందని, అంగన్వాడికి వచ్చే పిల్లలకు యూనిఫామ్ కూడా గవర్నమెంట్ ఉచితంగా అందిస్తుందని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అరుంధతి, ఆయమ్మలు శారదా, నీలమ్మ, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.





## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును నిలిపివేయాలి

**ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్**

భువనగిరి,జూన్ 10 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును నిలిపివేయాలని భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పరిపాలన అధికారికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా,మంగ ప్రవీణ్ మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో కొనసాగిం చడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న అర్బన్, రెసిడెన్షియల్ స్కూల్ ని అందులో పని చేస్తున్న కొంత మంది,సిబ్బంది యొక్క స్వార్ధ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వ,సిఫారసు మేరకు తరలింపును చేపట్టడం అస మంజసమని అన్ని విధాల విద్యార్థులకు సిబ్బందికి సౌకర్యంగా,ఉండే జిల్లా కేంద్రంలోని ఈ యొక్క పాఠశాలను నిర్వహించాలని అన్నారు అధికారులు గౌరవ కలెక్టర్,సంబంధిత డీఈఓ వెంటనే స్పందించి తరలింపును నిలుపుదల చేయాలని కోరారు.

## మల్లపురాజుపల్లిలో బీజేపి శ్రేణుల సంబరాలు



నాంపల్లి, జూన్,10(ప్రజా జ్యోతి):ఎన్డీఏ ఆధ్వర్యంలో ముచ్చటగా మూడోవసారి భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఆదివారం ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో బీజేపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ, డిజే ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ పాల్గొని మాట్లాడారు. దేశ పురోగాభివృద్ధి నరేంద్ర మోడీ హయాంలోని సాధ్యం అవుతుందని అన్నారు.



## నేషనల్ హైవే 565 నల్లగొండ బైపాస్ రోడ్డు బాధితుల అరణ్య రోదన

నల్లగొండ –జూన్ 10, (ప్రజాజ్యోతి): జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అందుబాటులో ఉన్న బైపాస్ రోడ్డు బాధితులందరూ కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న అధికారులు కూడా ఇది మా చేతిలో ఏమీ లేదు ,ఇది ఏది మార్చాలన్నా మంత్రి చేతిలోనే ఉంటుందని తెలియజేశారు. అది విన్న బాధితులందరూ బయటకు వచ్చి మన మంత్రి మొదటిరోజు కలవమన్నటువంటి మన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని కలవడానికి మున్సిపాలిటీకి వెళ్లడం జరిగింది. ఇంతకుముందు ఒకసారి మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ లో చైర్మన్ నికలిసినప్పుడు బాధితులను ఆఫీస్ నుండి గెంటి వేయడం జరిగింది. అయినా సరే చీదరించుకున్న సరే మరలా చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి బతిలాడుకుందాం అని మున్సిపాలిటీకి వెళ్లడం జరిగింది. బాధితుజనాన్ని చూసినటువంటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పుడే వస్తాను.. 10 నిమిషాలు వెయిట్ చేయండి అని చెప్పి చిన్నగా మున్సిపాలి నుంచి జారుకుని వెళ్లిపోయారు. పాపం బాధితులందరూ రెండు గంటలు మున్సిపాలిటీలో భోజనం లేకపోయినా సరే చైర్మన్ ని కలవాలి తమ గోడును వెళ్ళబోసుకుందామని సుమారు రెండు గంటలు ఎదురు చూశారు కానీ చైర్మన్ ఫోన్ లో స్పందించడం కానీ, రావడం కానీ జరగలేదు. తిరిగి అదే ప్రజలు మరల కలెక్టరేట్ కు వచ్చి మీడియా సమక్షంలో బాధితులు ముఖ్యంగా ,మహిళలు చిన్నపిల్లలతో సహా ఈ అన్యాయమైన, అరాచకమైన బైపాస్ రోడ్డుకు( బడా బాబుల లబ్ధికోసం) ఆప్షన్ 3 ని ఎంపిక చేసి ,మా కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని , జీవితాంతం మా రక్తాన్ని ధారపోసి కొనుక్కున్నటువంటి ప్లాట్లు, ఇల్లు పోతే మాకు ఆత్మహత్య శరణ్యమని, దయచేసి మమ్ముల రక్షించాలని దండాలు పెడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మీడియా సమక్షంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే 565 బాధితులు సుధాకర్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలి

**నాణ్యమైన విద్యను అందించి ఎంఏ మోడల్ హై స్కూల్ పేరు సాధించాలి**

**ఉన్నత ప్రమాణాలు ఉన్న పాఠశాల ఎంఏ మోడల్ హై స్కూల్... ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్**

కోదాడ టౌన్ జూన్ 10 ( ప్రజా జ్యోతి): విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ పక్క వీధిలో ఎమ్మెస్





కళాశాల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఏ మోడల్ హై స్కూల్ పాఠశాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన ఈ పాఠశాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరించాలన్నారు పాఠశాల ప్రిన్సిపల్ షేక్ సులేమాన్ మాట్లాడుతూ నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో అనుభవాగ్నులైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధనను అందిస్తామన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ అనుకూలమైన ఫీజులతో విద్యానందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఖాదిరి సాహెబ్ రషీద్ మాజీ కౌన్సిలర్ షమ్మి, మౌలానా అతహర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రైతులకు యంత్రాంగం ఆసరా!

**త్వరితగతిన పూర్తవుతున్న పనులు,సమయం ఆదా తక్కువ ఖర్చుతో చకచకా సాగుతున్న వైనం వ్యవసాయ పనులకు యంత్రాలను ఆశ్రయిస్తున్న రైతులు**





నిడమానూరు,జూన్ 10(ప్రజాజ్యోతి):పంటలు చేతికొచ్చే సమయంతో పాటు పంటలు వేయడం మొదలుకొని పంటలను తొలగించడం వంటి పనులకు రైతులకు వ్యవసాయ పనిలో కూలీల పని చాలానే ఉంటుంది. గతంలో యాంత్రీకరణ అందుబాటులో లేనప్పుడు ఏ రకమైన వ్యవసాయ పనైనా రైతులు కూలీలతోనే చేయించేవారు. రానురాను కూలీల కొరత పెరగడంతో పాటు కూలీల రేట్లు విపరీతంగా పెరగడంతో కూలీల కొరతను అధికమించేందుకు రైతులు ప్రతి పనికి వీలైనంతగా యంత్రాలు లేదా ట్రాక్టర్ల ద్వారా పనులను చేపడుతూ యాంత్రీకరణ వైపు చూస్తున్నారు. దుక్కిదున్నడం మొదలుకొని పంటను వేయడం, వేసిన పంటలను నూర్పిడి చేయుట,పంటను ఇంటికి తీసుకు రావడానికి, పంటను మార్కెట్ యార్డులకు తరలించడానికి ప్రతి పనిని ఈయంత్రాల ద్వారా చేపడుతూ రైతులు యాంత్రీకరణపై ఆధారపడు తున్నారు.మండలంలో రైతులు ఎక్కువగా పత్తి, వరి పంటలను ఎక్కువగా సాగు చేస్తారు. కూలీల కొరత అధికంగా ఉండటంతో రైతులు యంత్రాలపై ఆధారపడాల్సి వస్తుంది. మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీల కొరతతో ఇబ్బందులే పడుతున్న రైతులకు అందుబాటులో ఉన్న యంత్రీకరణను వినియోగించు కుంటూ వ్యవసాయ పనులను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. యంత్రాల ద్వారా వ్యవసాయ పనులు చేసుకోవడానికి కొంత ఖర్చు ఎక్కువయినప్పటికీ అనుకున్న రోజు పనులు చేసే వీలు చేపడుతూ పంటలను వేయడం, తీయడం వంటి పనులను ట్రాక్టర్ ద్వారా మిషన్ ద్వారా చేపడుతున్నారు. కూలీల కొరతతో వ్యవసాయనికి దూరమైన రైతులు కూడా నూతన యాంత్రీకరణ పరికరాల రాకతో మళ్లీ వ్యవసాయ చేస్తూ యంత్రాలతో పనులు చేసుకుంటున్నారు.

### పత్తి కర్ర తీయడం నుంచి మొదలు

రైతులు ఖరీఫ్ కు వ్యవసాయ పోలాలను సిద్ధం చేయడానికి సీజన్ కు ముందుగానే గతంలో ఎడ్లను అరకగా సిద్ధం చేసుకొని పొలంలో అడుగుపెట్టి పత్తికర్రలు తీసివేసి పొలాన్ని దున్నేవారు. ఇప్పుడు యంత్రాల ద్వారా పనులు చేయడం ద్వారా రైతులు పత్తికర్రలు తీయడం మొదలుకొని ట్రాక్టర్ల ద్వారా ప్రత్యేక మిషన్ల ద్వారా పత్తికర్రలు తీసివేస్తూ ఖరీఫ్ కు సిద్ధం చేస్తున్నారు.పత్తికర్రలు తీయడానికి కూలీల కొరత ఎక్కువ ఉండటంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా పత్తికర్రలు తీయడానికి మొగ్గు చూపు తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ కు పత్తికర్రలను తీయడానికి, దగ్గర పోగు చేయడానికి ఎకరానికి రైతులు 1500 నుంచి 2000 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. దుక్కిదున్నడానికి ఎకరాకు రూ. 1500 రూపాయలు చెల్లించి దున్నడం, తద్వారా భూమి చదును కోసం రోటవేటర్ కు ఎకరాకు 1800 రూపాయలు ఇలా రైతులు ప్రతి పనికి యాంత్రీకరణ వినియోగించు కుంటూ పనులను పంటలను సాగు చేయడానికి వినియోగించుకుంటున్నారు.

### పంట చేతికి వచ్చి మార్కెట్లకు తరలించే వరకూ

మండలంలో రైతులు సాగు చేసిన పత్తి, వరి పంటలను సాగు చేయడానికి యాంత్రీకరణను ఉపయోగించుకున్నా పంట చేతికి వచ్చే సమయంలో కూడా కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో హార్వెస్టర్ ద్వారా పంటలను కోసి నూర్పిడి చేపడుతున్నారు. కూలీల కొరత కారణంగా అందరి రైతుల పంటకు ఒకేసారి కోతకు రావడంతో రైతులు కూలీలు దొరక్క ఉక్కిరిబిక్కిరి అయ్యేవారు. యంత్రాల రాకతో కూలీల ద్వారా 5 నుంచి 6 రోజుల వరకు పట్టే పనిని ఒకే రోజు చేసే అవకాశం ఉన్నందునా కూలీల కొరతకు ప్రత్యామ్నాయంగా యాంత్రాలు అన్నదాతలకు ఆసరగా నిలువడంతో మరింత మంది యువరైతులు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తూ యాంత్రీకరణ ద్వారా వ్యవసాయం చేయడానికి మొగ్గు చూపుతున్నారు.



## పూరి గుడిసె దగ్ధం

మోతె జూన్ 10 ( ప్రజాజ్యోతి ) : పూరి గుడిసె దగ్ధం అయిన ఘటన సోమవారం మండల పరిధిలోని అన్నారి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్థులు బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం పడిశాల సువార్త వయస్సు 52 తనకు ఉన్న పూరి గుడిసె ప్రమాద వశాత్తూ కాలి బూడిద కావడం తో బట్టలు బియ్యం కొంత మేరకు డబ్బులు కాలిపోయినట్లు వాపొత్తు తెలిపారు నిశ్రయురాలు అయిన నాకు ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని కోరారు

## కొమ్ము యాదయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



నార్కట్ పల్లి జూన్ 10( ప్రజా జ్యోతి) అనునిత్యం ప్రజల సమస్యకై పోరాడుతూ, ప్రజల మనల్ని పొంది న ప్రజా నాయకు డు, మృదు స్వభావి, మరణం చాలా బాధాకర మని మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు. సోమవారం అక్కెనపల్లి గ్రామంలో కొమ్ము యాదయ్య మహా రాజ్ అంతక్రియలో ఆయన పాల్గొని మృతదేహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఆయన వెంట జాల సైదులు యాద వ్, కొమ్ము అనిల్, ఆది మల్ల నర్సింగ్, ఆది మల్ల మధు, మంద మహేష్, మంద మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకినేని వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

చివ్వెంల జూన్ 10(ప్రజాజ్యోతి):చివ్వెంల మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు జన్మదినం ని పురస్కరిం చుకొని ఘనంగా వారి యొక్క జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి రావడం చాలా సంతోషకరం అన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం పాటుపడే ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో సంకినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతమై పేద ప్రజల పక్షాన వారు నిరంతరం కృషి చేస్తున్నందుకు సంకినేని వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరరు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు,జిల్లా పార్టీ నాయ కులు రమావత్ మంగ్త నాయక్,దొంగరి అంజయ్య మాధవరపు, అనీల్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నోజు వెంకటాచారి, బానోతు శ్రీనివాస్ నాయక్,ధారావతు రఘునాయక్, బీసీ మోర్చా అధ్యక్షులు పగిళ్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.





## నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ఎడిఎ పోరెడ్డి నాగమణి**

మిర్యాలగూడ,జూన్ 10, ( ప్రజా జ్యోతి ): రైతులకు నాణ్య మైన విత్తనాలనే అమ్మాలని, నాసిరకం విత్త నాలను అంటగట్టి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. సోమవారం దామరచర్ల మండలకేంద్రం లోని పలు ఫర్టిలైజర్ షాపులను సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు,ఇన్వాయిస్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆధీకృత లైసెన్స్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాల న్నారు. తప్పనిసరిగా రసీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, కొనుగోలు సమయంలో లాట్ నెంబర్లు, విత్తన ప్యాకెట్ లేబుళ్లను చూసుకో వాలని రైతులకు సూచించారు. బీటీ–3 పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని, ఆట్టి విత్త నాలను విక్రయించినా, సాగు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా అలాంటి విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలన్నారు.

డీలర్లు అందరూ కూడా ఎరువుల విక్రయాలు ఈపాస్ ద్వారా మాత్రమే కొనసాగించాలని సూచించారు. ఆమె వెంట దామరచర్ల మండల వ్యవసాయ అధికారి బి.కళ్యాణ్ చక్రవర్తి,వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ క్రైమ్ లలో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 13న వేలం పాట

తుంగతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి) : ఎక్సైజ్ క్రైమ్ లలో స్వాధీనం చేసుకున్న వివిధ వాహనాలకు ఈనెల 13న తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం మాట్లాడుతూ... ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కొందరు ఎక్సైజ్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా తమ వాహనాలపై సారాయి పటిక బెల్లం తరలిస్తుండగా వారిని అరెస్టు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం స్వాధీనం చేసుకున్న వాహనాలకు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వాహనాలలో టీవీ ఎక్సెల్ బైకులు. హీరో హొండా. స్ప్లెండర్. షైన్. బజాజ్ 100. డిస్కవర్. హీరో హొండా. యమహా. మాస్ట్రో తదితర 12 వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 10 గంటలకు కార్యాలయానికి చేరుకొని ధరావత్ సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## ఆడపిల్లల భవిష్యత్తుకై 2,35,000 సాయం



భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి): మండలంలోని గౌస్ కొండ గ్రామంలో ఆడపిల్లల భవిష్యత్తుకై 2,35,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. గ్రామానికి చెందిన వాకిటి జంగారెడ్డి చిన్ననాటి మిత్రుడు కొయ్యడి నరసింహ నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అతనికి ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు కొరకై మానవ దృక్పథంతో అమ్మ వాకిటి లక్ష్మమ్మ ఫౌండేషన్ 50,000 మాజీ సర్పంచ్ ఫకీర్ లావణ్య దేవేందర్ రెడ్డి 25,000 కరీంనగర్ వాస్తవ్యులు వంగాల లింగారెడ్డి 21,000 దుబ్బాక లింగస్వామి ఐలయ్య 20,000 కందకట్ల రాజశేఖర్ రెడ్డి ఎల్లగిరి 15,000 గుర్రం శ్రీధర్ రెడ్డి 10,000 వాకిటి రాజి రెడ్డి భరత్ రెడ్డి 10,000 మరికొంతమంది మిత్రుల సహకారంతో మొత్తం 2,35,000 రూపాయలు సాయం సోమవారం రోజున దాతలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. బాల్ రెడ్డి ఎన్. శ్రీనివాస్ రెడ్డి కె. బాల్ రాజు డి. కృష్ణ అంజయ్య కె. సైదుల్ పి. వెంకటేష్ ఎల్. మధుశంకర్ ఎమ్. రజిని డి. మల్లేష్ మహాకాళి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మరు భూమిని... కబ్జా చేస్తున్నారంటూ.. తహసిల్దార్‌కు వినతి



మిర్యాలగూడ, జూన్ 10,(ప్రజాజ్యోతి): తరాలు మారిన...దళితుల తలరాతలు మారటం లేదు... ఊరి చివర గూడెలు... మనిషి చనిపోతే ఖననం చేసేందుకు మరు భూమి కూడా లేని నిస్సహాయ బతుకులు... ఏ కాల్వకట్టల వెంటో పూడ్చి పెడుతుంటే... ఇప్పుడు ఆ భూమిని సైతం కబ్జా చేస్తూ... ఖననం చేసేందుకు చోటే లేకుండా చేస్తున్న దుస్థితి మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెంలో నెలకొంది. దళిత కాలనీ ప్రజలకు స్మశాన వాటిక లేకపోవడంతో ఎన్నో సంవత్సరాలుగా గ్రామ శివారులో ఉన్న మూసి జాలు కాలువ కట్టకు మృతదేహాలను ఖననం చేస్తూ వస్తున్నారు. మూసీ నదిలో అంతర్భాగంగా ఉన్న ఈ కాలువ తడకమళ్ళ నుండి మొదలై సుబ్బారెడ్డి గూడెం మీదుగా రాయినిపాలెం వరకు రైతులకు నీళు అందించేందుకు ఏర్పాటు చేశారు.ఈ కాల్వ కట్టపై గతంలో ఎడ్లబండ్లు,ట్రాక్టర్లు తిరిగేంత విశాలమైన విస్తీర్ణంలో ఉండేది. కాగా ఏళ్ల తరబడి కట్ట వెంబడి ఉన్న రైతులు ఆక్రమిస్తుండటం తో కాలువ ఉనికిని కోల్పోయే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తమకు ఖననం చేసే చోటు లేకుండా పోవడమే కాకుండా, ఆయకట్టు చివరి రైతులకు నీరు అందే పరిస్థితి కూడా లేకుండా పోతుందని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి కబ్జాల చెర నుండి కాలువ కట్టను రక్షించాలంటూ సోమవారం మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద సైదులు, మంద శివ, ఆదిముల నాగేశ్వరరావు, ఇంద్రపల్లి గురవయ్య, మంద నాగేష్, ఇంద్రపల్లి అభి తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోడు ముగియటంతో ప్రజా పాలన దరఖాస్తుల లోపాలు సవరణ

పెన్ పహాడ్ జూన్ 10 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్ ముగియటంతో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తు లోపాలను సవరణ కార్యక్రమము గురువారం ప్రారంభమైనది గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు కొరకు, ప్రజాపాలనలో సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 500 కు గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ కొరకు తప్పు ఒప్పులను సవరణ కార్యక్రమం జరుగుతున్నది సోమవారం మండలంలో వివిధ గ్రామాల ప్రజల సమస్యలను మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బంది పలు తప్పులున్న దరఖాస్తులను సవరణ చేసినారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పెదమర్తి సంపత్ కుమార్, టైపిస్టు ఏలేటి మహేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎండి ఒలియాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ రైతులకు అండగా ఉంటా

**లిఫ్ట్ ఇరిగేషన్ ల కింద చివరి ఎకరం భూమికి నీరు అందించేడమే లక్ష్యం**

**లిఫ్ట్‌ల సామర్థ్యానికి అనుగుణంగా నీరు అందడం లేదు**

**అధికారులు జవాబు చెప్పాలి**

**భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్**



కోదాడ టౌన్ జూన్ 10 ( ప్రజా జ్యోతి): సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ లను స్థాయి సామర్థ్యంతో పనిచేయించడమే తన లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు సోమవారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పని తీరుపై జిల్లా కలెక్టర్ అధికారులతో రైతుల సమక్షంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు సాగర్ ఎడమ కాలువపై హుజూర్నగర్ నియోజకవర్గంలో 35 లిఫ్టులు కోదాడ నియోజక వర్గంలో 19 లిఫ్టులు ఉన్నాయన్నారు. వీటిలో పూర్తిస్థాయిలో పనిచేసే పాక్షికంగా పనిచేసే పూర్తిగా పని చేయని లిఫ్టుల వివరాలను నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఈడి స్క్రీన్ పై గణాంకాలను అడిగి తెలుసుకున్నారు సగానికి పైగా లిఫ్టులు సామర్థ్యానికి అనుగుణంగా పనిచేయకపోవడంపై అధికారులను కారణాలు చెప్పాలని సమావేశంలో ఆదేశించారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సమస్యలను తన దృష్టికి తేవాలని లిఫ్టులు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు ప్రభుత్వం పక్షాన చర్యలు చేపడతానన్నారు లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్వహణలో రైతులపై భారం తగ్గించేందుకు లిఫ్టుల పై సాంకేతిక సిబ్బంది ఎలక్ట్రిషన్ ఆపరేటర్ వాచ్మెన్ ఫిట్టర్ పోస్టులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తామన్నారు వీరికి ప్రభుత్వమే వేతనాలు ఇస్తుందని చెప్పారు అర్హతలను బట్టి అధికారులు లిస్ట్ కమిటీలు గతంలో పనిచేసిన వారినా లేదా కొత్త వారిని తీసుకోవాలా అన్న నిర్ణయం వారిక



# చిన్నారులలో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఐసిడిఎస్ పిఓ మమత**


మిర్యాలగూడ, జూన్ 10,( ప్రజా జ్యోతి ) : చిన్నారులలో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత కోరారు. సోమవారం స్థానిక సాయి మందిరం హాలులో జరిగిన ప్రాజెక్టు సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలలో ప్రతి టీచర్ పిల్లల ఎత్తు,బరువు ప్రతి రోజూ పరిశీలించాలని, ఎన్ హెచ్ టీజి యాప్ సర్వేలో గుర్తించాలని కోరారు.గుర్తించిన బరువులు ఎన్ఎఫ్ హెచ్ఎస్–5 డేటాతో సమానంగా ఉండాలన్నారు. లోపం ఉంటే బాలామృతం ఇవ్వాలని, దాంతో పెరుగుదల లేకుంటే బాలామృత్తం ప్లస్ ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఈ



నెల 11 నుండి ఎన్ హెచ్ టి జి సర్వే సమర్ధవంతంగా 100 శాతం పూర్తిగా నిర్వహించాలని ఐటీ డిసి రమాదేవి కోరారు. టీచర్స్ కు సాంకేతిక సమస్యలను నివృత్తి చేశారు. సమావేశంలో సూపర్వైజర్లు రేవతి, మాధవి, రాధిక, పద్మా, లీలాకుమారి, సుశీల, నజ్మాబేగం, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, టీచర్లు పాల్గొన్నారు.

# స్టడీ సర్టిఫికెట్లు పోయినవి

నడిగూడెం జూన్ 10( ప్రజా జ్యోతి ): టెన్త్ క్లాస్ సర్టిఫికెట్లు పోయినవి దయచేసి దొరికినచో ఇవ్వగలరని నా యొక్క మనవి నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన కలకొండ శ్రవణ్ సోమవారం తన గ్రామం కరివిరాల నుండి టు వీలర్ పై కోదాడకు వెళ్తుండగా మార్గమధ్యంలో సర్టిఫికెట్లు పోయినవి దయచేసి ఎవరికైనా దొరికితే ఈ నెంబర్ ని 8919652824 కాల్ చేయగలరని మనవి. నా యొక్క సర్టిఫికెట్లు దొరికి తెచ్చిన వాళ్ళకి నా వంతు సహాయం అందిస్తానన్నాడు.



# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

**బడుగు లక్ష్మయ్య**

**టీడీపీని బలోపేతం చేద్దాం : వర్కాల వెంకటేష్ గౌడ్**



చౌటుప్పల్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి బడుగు లక్ష్మయ్య అన్నారు. నందమూరి బాలకృష్ణ జన్మదినం పురస్కరించుకొని, సోమవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చౌటుప్పల్ మండలం లోని గ్రామాలలో గల టిడిపి దిమ్మలను పరిశీలించి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ జూన్ 20 నుంచి మండల వ్యాప్తంగా టిడిపి జండా పండగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ వస్తేనే తెలంగాణ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు.

చౌటుప్పల్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ కు టిడిపి అవసరం ఉందని పేర్కొన్నారు. సమిష్టి కృషితో తెలంగాణలో టిడిపిని బలోపేతం చేద్దామన్నారు. వివిధ పార్టీలోకి వెళ్లిన నేతలు, కార్యకర్తలు టీడీపీ పార్టీలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమం లో టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, నల్ల పర్వతాలు యాదవ్, పాశం రఘుపతి, సుంకర జంగయ్య గౌడ్, తడక కోటేశ్వర్, గుర్రం నరసింహ, జక్క మోహన్ రెడ్డి, దేప నగేష్,ఉదరి నరసింహ,అనంగాళ్ల నరసింహ,సదక్ పాషా, సందగల్ల శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ... తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంసిపిఐయు ఆందోళన




మిర్యాలగూడ, జూన్ 10:-( ప్రజా జ్యోతి ): ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఎన్.హరిబాబుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలు, ఆరోగ్యం గృహవసతి,నివాస స్థలాలు, పౌష్టిక ఆహారము,నిత్యవసర ధరలు,విద్య,నిరుద్యోగం లాంటి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని,ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఇప్పటి పరిస్థితులలో చాలా అత్యవసరమన్నారు.వృద్ధులకు 4,000, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి మహిళకు రూ.2,500 మంజూరు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే నేరుగా లబ్ధిదారులకుఅందించాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులకు రైతుబంధు,వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ వెంటనే మంజూరు చేయాలన్నారు.పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వాలన్నారు-రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండరు తక్షణమే ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు.ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని ఉద్యోగ ఉపాధి కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు- కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్, జ్యోతి, మోహన్ నాయక్, అనూక్, ఆశీర్వాదం, సైదులు, నాగయ్య, సందీప్, గురువయ్య, లింగమ్మ, రమణ, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యమగాని బిక్షం**



తుంగతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి) : తుంగతుర్తి నియోజకవర్గాన్ని ప్రజాపాలనతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్ పై కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీఆర్ఎస్ కోవర్టులు గా మారి చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యామగానీ బిక్షం హెచ్చరించారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతితో వంగమర్తి నుండి ఇసుకను యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తుండగా ఎమ్మెల్యే ఇసుక దందా చేస్తున్నారంటూ కొంతమంది బిఆర్ఎస్ పార్టీ కోవర్టులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఇట్టి విషయంపై మీడియా సమక్షంలో ఎమ్మెల్యే మందుల సామెల్ స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచంద్ర కు ఫోన్ చేసి మాట్లాడగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే అనుమతితో ఇసుకను ప్రభుత్వం చేపడుతున్న పనులకు తీసుకు వెళు తున్నట్టు వివరణ ఇచ్చారనీ తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా భారీ మెజార్టీతో గెలవడం స్థానిక ఎమ్మెల్యేకు ఇష్టం లేదని ఆయనను బదనాం చేసే విధంగా ఆరోపణలు చేయడం తగదన్నారు. తనకు వచ్చిన మెజార్టీ కంటే ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి 20,000 వేల మెజార్టీ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ది అన్నారు. సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ విమర్శిస్తే పెద్ద నాయకులం అవుతాం అనుకోవడం వారి అవివేకం అన్నారు. పాత కొత్త అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అందరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసికట్టుగా అండగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. ఇకముందు ఎవరైనా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారికి ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని అన్నారు.

## చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్ రవిపై చర్యలు తీసుకోవాలి

**గత సంవత్సరం పెండింగ్ బిల్లులు చెల్లించాలని విన్నపం.**
**గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు 150 మంది గ్రామస్తులు వినతిపత్రం అందజేత.**
**కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన గ్రామస్తులు.**



చివ్వెంల జూన్ 10 (ప్రజాజ్యోతి): చివ్వెంల మండలంలోని బండమీది చందుపట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్ళని వారికి హాజర్లు వేసి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.ఈ సంవత్సరం ఏప్రిల్,మే నెలలో పనిచేసిన వారికి డబ్బులు చెల్లించడం లేదన్నారు.పని చేసిన వారికి పే స్లిప్పులు ఇవ్వడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ రవిని అడిగితె నేను ఇవ్వను మీరు ఎం చేస్తారో చేసుకొండని బెదిరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.200 మందికి పైగా కూలీలు పని కావాలని దరఖాస్తు పెట్టిన ఏవో కారణాలు చూపెట్టి పని కల్పించకుండా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.హైదరాబాద్,హుజుర్నగర్ వలస వెళ్లిన వారు,గ్రామంలో ఉండి పనికి వెళ్ళని వారిని గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి హాజర్లు వేసి ప్రభుత్వ సొమ్మును కాజేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.లేని వారికి హాజర్లు వేయడంతో పనికి వెళ్లిన వారికి రోజు కూలీ రూ.120 మాత్రమే వేసి మాకు అన్యాయం చేశారని.ఇప్పుడు పని కల్పించమని అడిగితె ఎస్టిమేట్ లేదు పని లేదని చెపుతున్నారని,గ్రామంలో లేని వారికీ హాజర్లు వేయడంతో ఇప్పుడు తమకు పని లేకుండా పోయిందని కలెక్టర్ ముందు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. రోజుకు సగటున రూ.280 కూలీ ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా గ్రామస్తులు కలెక్టర్ వెంకట్రావు కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.దింతో డి ఆర్ డి ఏ పిడి మధుసూదన రాజు వారి వద్దకు చేరుకొని రెండు రోజుల్లో పూర్తి విచారణ చేసి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు చెప్పారు.గ్రామానికి అధికారులు వచ్చినప్పుడు తమ సమస్యలు చెప్పుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆనంతుల యల్లయ్య, కొండేటి ఉపేందర్, సునీల్, అభిమల్ల వెంకన్న, రేణుక, సునీత, లక్ష్మి, మోలుగురి జానమ్మ, వినోద, మైసమ్మ, యల్లమ్మ, లలిత, వెంకటమ్మ, గుర్వమ్మ, చిన్న యల్లమ్మ, గుద్దేటి వెంకటమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ బడిలో చేర్చండి భవితకు బాటలు వెయ్యండి

భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్చండి వారి భవితకు బాటలు వెయ్యలని ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పిల్లల తల్లిదండ్రులను కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించలని అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిన్నమనేని ఎల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

**తెలంగాణ జిల్లా వికాస్ సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు**



పెన్ పహాడ్ జూన్ 10(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన పిన్నమనేని ఎల్లయ్య గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో మృతి చెందడం కుటుంబానికి తీరనిలోటని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎల్లయ్య దశదిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను కుమారుడు సందీప్ ను ఎల్లయ్య భార్య లక్ష్మి ఓదార్చి ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలతో ఎల్లయ్య మమేకమై మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వంతో అందరినీ కలుపుకొని ప్రజలతో కుటుంబ సభ్యులతో చాలా మంచిగా మాట్లాడేవాడని వ్యక్తిగా చాలా వ్యక్తిత్వం గల వ్యక్తిని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నాగేశ్వరరావు, మండల సీనియర్ సిటిజన్ అధ్యక్షులు దొంగరి నాగయ్య, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జడ వీరయ్య, కత్తి ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, ధనియాకుల శ్రీనివాస్, మసనం నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవస్థానం కౌలు భూమి వేలం

మఠంపల్లి జూన్ 10 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న వేణుగోపాల స్వామి దేవస్థానం సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు దేవాలయం వ్యవసాయ భూములు కౌలు బహిరంగ వేలం నిర్వహించడం జరిగినది, మొత్తం భూమి 15 ఎకరాల 30 గుంటలు 2024 సంవత్సరం నుండి అనగా ఒక సంవత్సరం కాలపరిమితి 2024-25 మొత్తం రూపాయలు 2,71,800 పడినారు,బహిరంగ వేలం లో పాట దక్కించుకున్న వారు,పాడిన రేట్ల వివరములు,ఐతగాని పిచ్చయ్య

593 సర్వేనెంబర్ 2-00 తరి గున్నేకుండ పడమర భాగం 38200 రూపాయలు కరింగుల పిచ్చయ్య

593 సర్వే నెంబర్ 1-00 గున్నేకుండ దక్షిణ భాగం 24500 రూపాయలు,ఐతగాని పిచ్చయ్య

594 సర్వేనెంబర్ 5-20 తరి గున్నేకుండ తూర్పు భాగం 113300 రూపాయలు,ఐతగాని విరయ్య

594 సర్వే నంబర్ 0-10 తరి గున్నేకుండ ఉత్తర భాగం 5800 రూపాయలు,కొండ నాగేశ్వరావు

726 సర్వేనెంబర్ 7-00 నాముక్రింద పొలం 90000 రూపాయలు కి వేలంపాటలో పాల్గొని దక్కించుకున్నవారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి టి వెంకట చలపతి, పరిశీలకులు వెంకటనారాయణ,మరియు సింగారపు సైదులు, మద్ది హుస్సేన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లచ్చి రెడ్డి, నరసయ్య, కోటయ్య, మరియు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్ గౌడ్, మరియు భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువులో అంతరాలు పోవాలి**

**విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత**

**తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదుకు విస్తృత ప్రచారం.... తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ**

కోదాడ టౌన్ జూన్ 10 ( ప్రజా జ్యోతి): ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెఏ మంగ పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు ఉపాధ్యాయులు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని కోరారు సమాజంలో ప్రభుత్వ బడులు నిలబడ్డప్పుడే చదువుల్లో అంతరాలు పోతాయన్నారు. ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విద్యా రంగంపై తల్లిదండ్రులకు పూర్తి భరోసాను కల్పించాలని కోరారు తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు చేస్తున్న కృషి లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమై ఉన్నాయని తల్లిదండ్రుల్లో ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగం తోనే రాజ్యాంగపరమైన హక్కులు సమాజానికి అందుతాయన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులు నిలబడేందుకు సమరశీల ఉద్యమం చేస్తున్నట్లు పేర్కొన్నారు జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు వి వెంకటరమణ కాప్రా ఉపాధ్యక్షులు జి వెంకటరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రంగారె




# యమ్‌యమ్ పాన్ క్లబ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ టౌన్ జూన్ 10 , (ప్రజా జ్యోతి): నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో యమ్ యమ్ పాన్ క్లబ్ (మిస్టర్. మీర్జా ముహమ్మద్ బేగ్ ఆదిల్ యాజమాన్యం) ఈరోజు ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిథి గుమ్మల మోహన్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ, గౌరవ అతిథి శ్రీ డాక్టర్ ఎఎ ఖాన్ కాంగ్రెస్ నాయకుడు, నేషనల్ షరీఫ్, కొమ్ము శంకర్ కౌన్సిలర్, అమీర్ కౌన్సిలర్, సమద్ కౌన్సిలర్, ఇబ్రహీం కౌన్సిలర్, మెహబూబ్ అలీ ఇంతియాజ్ కౌన్సిలర్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# నల్లగొండ డిసిసిబి చైర్మన్ రేసులో మునుగోడు పిఎసిఎస్ చైర్మన్

## కుంభం శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ జూన్ 10, (ప్రజా జ్యోతి) : జూన్ 10 సోమవారం, నల్గొండ టిసిసిబి చైర్మన్ రేసులో మునుగోడు పిఎస్‌సిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పోటీ పడుతున్నాడని వారు ముందంజలో ఉన్నారని వారి అనుచరులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుత చైర్మన్ గోగిడి మహేందర్ రెడ్డి పై మెజార్టీ సభ్యులు 14 మందితో అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందించిన డైరెక్టర్లు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులతో చైర్మన్ రేస్ లో నిలిచిన శ్రీనివాస్ రెడ్డి. ఈ విషయం తెలిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మరియు మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నమ్ముకున్న నాయకుడికి, తాను పనిచేస్తున్న పార్టీ అభివృద్ధికి విధేయుడుగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి చైర్మన్ పదవి దక్కడం హర్షించదగ్గ విషయమని పలువురు వాపోతున్నారు. త్వరలో చైర్మన్ పదవి దక్కించుకోనున్న కుంభం శ్రీనివాస్ రెడ్డికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# రామోజీరావుకు జర్నలిస్టుల నివాళ్ళు



నల్గొండ జూన్ 10, (ప్రజా జ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాలలో జర్నలిజం లో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన అక్షర యోధుడు ఈనాడు ఈటీవీ గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు కి నల్లగొండ జిల్లా జర్నలిస్టుల తరఫున గడియారం సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద ఈరోజు శ్రద్ధాంజలి నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, కోటగిరి రామకృష్ణ, గోలి విజయకుమార్, గాదె రమేష్ ,జిల్లా యాదయ్య , ప్రేమ్ కుమార్ , అల్లి సుభాష్, బోగరి రామకృష్ణ, సలీం, గుండు వెంకటేశ్వర్లు, నగర భాస్కర్, కంచరపల్లి చంద్రశేఖర్, తడక శివప్రసాద్ కట్ట సుధాకర్, చౌడోజు సైదాచారి, ఈనాడు పత్రిక ఏజెంట్లు,తదితరులు పాల్గొన్నారు.